ప్రజాశక్తి
బుధవారం 28 జూన్ 2023
8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి

# 67 లే-అవుట్లలో.. 96 వేల ఇళ్లు



- డిసెంబరు 30 నాటికి పూర్తి చేసేలా హౌసింగ్ సన్నాహాలు
- దసరాకు మోడల్ కాలనీ గిడిజాలలో 890 ఇళ్లలో ప్రవేశాలు

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

విశాఖ జిల్లాలో 67 లే-అవుట్లలో నిర్మాణంలో ఉన్న 96,250 ఇళ్లను ఈ ఏడాది డిసెంబరులోగా పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. 2024 ఎన్నికల కోడ్ వస్తే ఇళ్ల నిర్మాణానికి బ్రేకులు పడే అవకాశం ఉండడంతో ఈ లోగానే జగనన్న కాలనీల నిర్మాణానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద కసరత్తే ప్రారంభించింది. ఎన్నికలే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన ఈ ఏడాది డిసెంబరు నాటికి జిల్లాలోగల 96వేల పైచిలుకు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేందుకు గానూ 67 లే-అవుట్లకు ఒక్కో జిల్లా స్థాయి స్పెషలాఫీసర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ దివాన్ మోయిదీన్ జిల్లాలోని సబ్బవరం, పెందుర్తి, పెదగంట్యాడ, ఆనందపురం, పద్మనాభం లోని 12 లే-అవుట్లలో ప్రాథమిక తనిఖీలు నిర్వహించి ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ హౌసింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**జిల్లాలో జగనన్న కాలనీ లే-అవుట్లు...**

| మండలం | గ్రామం | ఇళ్ల సంఖ్య |
|---|---|---|
| సబ్బవరం | పైడివాడ అగ్రహారం | 8000 |
| | నంగినారపాడు | 5000 |
| | గంగవరం | 7000 |
| పద్మనాభం | నర్సాపురం | 6000 |
| ఆనందపురం | గిడిజాల | 2200 |
| | గంధవరం | 2000 |
| | తంగుడుబిల్లి | 12000 |
| పెందుర్తి | ముదపాక | 6000 |

**దసరాకి జగనన్న కాలనీలు సిద్ధం..**

ఆనందపురం మండలం గిడిజాలలో 890 మోడల్ కాలనీ జగనన్న ఇళ్లను ఈ ఏడాది దసరా నాటికి సిద్ధం చేసి తొలివిడత ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లా గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నారు. గిడిజాల-3 ప్రాజెక్టులో 1300 ఇళ్లు నిర్మాణాలను వేగవంతం చేశారు. జిల్లాలోని 67 లే-అవుట్లలో 5600 మంది కార్మికులు పనిచేస్తున్నారు. 2023 డిసెంబరు నాటికి ఏమైనా ఇళ్లు మిగిలిపోతే వాటిని 2024 జనవరి, మార్చి నాటికి 100శాతం పూర్తిచేసి గృహప్రవేశాలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. డిసెంబరులోగా జగనన్న ఇళ్ల నిర్మాణం 50శాతం పూర్తిచేసే దిశగా మరో 3వేల మంది కార్మికులను ఏర్పాటు చేసుకునే దిశగా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. 96వేల పైచిలుకు ఇళ్లకు సంబంధించి 12 బ్రిక్ ప్రొడక్షన్ సెంటర్లను ప్రభుత్వం జిల్లాలో నిర్వహిస్తోంది. జిల్లాలో 67 లే అవుట్లలోకి ఆనందపురం మండలం తంగుడుబిల్లిలో భారీ జగనన్న హౌసింగ్ ప్రాజెక్టు సిద్ధమవుతోంది.

# అమ్మఒడిలో కోత

- నేడు తల్లుల ఖాతాలో నాలుగో విడత నగదు జమ
- 1,50,870 మందికి లబ్ధి

**ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి**

ఈ ఏడాది జగనన్న అమ్మఒడి పథకంలో ప్రభుత్వం కోత విధించింది. గతేడాది కంటే లబ్ధిదారుల సంఖ్య స్వల్పంగా తగ్గింది. 2019-20లో పిల్లల తల్లులు పొందిన లబ్ధి తరువాత ఏడాది నుంచి లేదు. తొలి ఏడాది అత్యధిక మందికి లబ్ధిచేకూర్చిన ప్రభుత్వం తరువాత నుంచి విధించిన షరతులు, నిబంధనలతో కొంతమంది అమ్మఒడి సాయం పొందలేకపోతున్నారు. అనకాపల్లి జిల్లాలో తొలిసారి 2019-20లో 1,62,814 మంది తల్లులు లబ్ధిపొందగా, 2022-23 నాటికి ఆ సంఖ్య 1,50,870 మందికి తగ్గింది. నాలుగో విడత అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాలో నిధులు జమచేసే ప్రక్రియకు బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సిఎం ఈ పథకం కింద డబ్బులు జమచేసే కార్యక్రమ సమయానికి కలెక్టరేట్‌లో కూడా పిల్లలు, తల్లిదండ్రులతో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, సంబంధిత అధికారులు సమావేశంకానున్నారు.

నాలుగో విడత అమ్మఒడి పథకం కింద విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు బుధవారం నుంచి ప్రభుత్వం జమచేయనుంది. లబ్ధిదారులతో పాఠశాలల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. తల్లుల ఖాతాలో 15వేలు జమవుతుందా? 13వేలు జమవుతుందా? అన్న స్పష్టత ప్రభుత్వం ఇవ్వలేదు. లబ్ధిదారుల జాబితా కూడా విద్యాశాఖకు పంపకుండా, గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు పంపించడంతో సరైన సమాచారం విద్యాశాఖాధికారులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది.




**జిల్లాలో 2019-20 నుంచి 2022-23 వరకు అమ్మఒడి లబ్ధిదారులు**

| సంవత్సరం | లబ్ధిదారులు | నగదు(కోట్లలో) |
|---|---|---|
| 2019-20 | 1,62,814 | 244.22 |
| 2020-21 | 1,49,381 | 224.07 |
| 2021-22 | 1,52,106 | 228.15 |
| 2022-23 | 1,50,870 | 226.30 |

## విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం : మంత్రి రజిని

వార్త మెయిన్‌లో..

## స్టీల్‌ప్లాంట్‌కు ఎక్స్‌లెన్స్ ఇన్‌కాస్ట్ మేనేజ్‌మెంట్‌లో నేషనల్ అవార్డు

వార్త మెయిన్‌లో..

## ముగ్గురు శ్రీచైతన్య విద్యార్థులు అదృశ్యం

వార్త మెయిన్‌లో..

## కెజిహెచ్‌లో సోలార్ ప్లాంట్‌కు ఎంఒయు



మంత్రి రజిని సమక్షంలో ఎంఒయు....

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** సిఎస్‌ఆర్ నిధులతో కెజిహెచ్‌లో రూ.50 లక్షలతో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యాన మంగళవారం ఎంఒయు జరిగినట్లు కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. కింగ్ జార్జ్ హాస్పిటల్, ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్‌తో కెజిహెచ్‌లోని సిఎస్‌ఆర్ బ్లాక్ రూఫ్ టాప్‌లో సౌర విద్యుత్‌ను ఇన్‌స్టాలేషన్ చేయడానికి ఎంఒయు జరిగిందని పేర్కొన్నారు. ఎంఒయుపై ఎఎంఎన్‌ఎస్ వైజాగ్ అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మంత్రి విడదల రజిని సమక్షంలో సంతకాలు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్‌ఆర్ ) కింద వైజాగ్ అసెట్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ చేపట్టిన ఈ సోలార్ పవర్ ఇన్‌స్టాలేషన్ ద్వారా కెజిహెచ్‌లో విద్యుత్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందని ఈ సందర్భంగా మంత్రి రజని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా చెత్తపన్ను వసూలు ఆపాలి

**సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు**

**ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ :** సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లనుపయోగించి ప్రజల నుంచి దౌర్జన్యంగా చెత్తపన్ను వసూలును వైసిపి ప్రభుత్వం ఆపాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్‌చేశారు. పిఠాపురంకాలనీలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెత్తపన్ను చెల్లించకపోతే అమ్మఒడి పథకం ఆపేస్తామని, చెత్తపన్ను టార్గెట్ ప్రకారం వసూలు చేయలేదని 10 మంది సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం తదితర చర్యలు ఆపకపోతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారం నుంచి దించక తప్పదని హెచ్చరించారు. విశాఖ నగర ప్రజలంతా ఆస్తిపన్ను చెల్లిస్తున్నారని, దీనిలో చెత్తసేకరణ ఛార్జీలున్నాయని, మరల ఎందుకు చెత్త పన్ను పన్ను చెల్లించాలని ప్రశ్నించారు. బాధ్యతగల ప్రభుత్వమైతే ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని చెత్తపన్నును రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. చెత్తపన్నులు, కరెంటు ఛార్జీలు తదితర భారాలపై వైసిపి ప్రజాప్రతినిధులను, నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ రెండేళ్లలో ప్రజల మీద విద్యుత్ భారాలు రూ.7400 కోట్లు వేశారని తెలిపారు. చెత్తపన్ను, ఆస్తిపన్ను భారాలు వేసి నడ్డి విరుస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆస్తిపన్ను, కరెంటు ఛార్జీలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. చెత్త పన్ను దౌర్జన్య వసూలు ఆపకుంటే రెండో దశ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

మిగతా 2లో..

## దౌర్జన్యంగా చెత్త పన్ను వసూలు ఆపాలి

మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు రక్షణకోసం గన్ లైసెన్స్ కోరడాన్ని తప్పుపట్టారు. నేడు అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి ప్రజలకు రక్షణ కావాల్సి వచ్చిందన్నారు. నిత్యం పన్నులు చెల్లిస్తున్న పేదలపై అధికారులు, ప్రజాప్రతినిధులు వేధింపులకు, బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. మధ్యతరగతి, పేద ప్రజలు స్థలాలను కబ్జా చేస్తున్న ప్రజాప్రతినిధులు రక్షణ కావాలని కోరడం పట్ల సిగ్గుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు పాల్గొన్నారు.

## ఐఐఎంలో ఎంబిఎ, పిహెచ్‌డి ప్రోగ్రామ్ నూతన బ్యాచ్ ప్రారంభం

**ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం తన మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రామ్‌లోని 9వ బ్యాచ్, 5వ బ్యాచ్ డాక్టోరల్ ప్రోగ్రామ్‌ను మంగళవారం హోటల్ నోవోటెల్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌పిసిఎల్ సిఎండి డాక్టర్ పుష్పకుమార్ జోషి హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఐక్యు (ఇంటెలిజెన్స్ కోషెంట్), ఈక్యు (ఎమోషనల్ కోషెంట్), ఎస్క్యు (ఆధ్యాత్మిక కోషెంట్) అంశాలపై పట్టు సాధించాలన్నారు. సందర్భోచిత జ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించడానికి, అత్యుత్తమ విద్యార్థులుగా మార్చడానికి అధ్యాపకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఇన్‌స్టిట్యూట్ 29వ ర్యాంక్ సాధించడం ఇటీవలి కాలంలో ఇన్‌స్టిట్యూట్ సాధించిన గొప్ప విజయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఎం విశాఖపట్నం ఛైర్‌పర్సన్ (అడ్మిషన్) ప్రొఫెసర్ మిలన్‌కుమార్ ప్రొఫెసర్ పిఆర్ఎస్ శర్మ, ప్రొఫెసర్ బి.శ్రీరంగాచార్యులు ప్రొఫెసర్ అనురాధ పాల్గొన్నారు.

## బిజెపితో ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌తో సహ ప్రభుత్వ రంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పిలి రామకృష్ణ ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 817వ రోజుకు చేరాయి. దీక్షల్లో టిఎన్ టియుసి కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనాలు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్.కృష్ణ, నంబాల సత్యనారాయణ, పెద్దాడ పైడిరాజు, పిండి కృష్ణ, కేసుబాయిన అప్పలరాజు, నక్కా పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆశీలు దందా అరికట్టాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** పూర్ణామార్కెట్ లోపల,బయట అక్రమ ఆశీలు వసూళ్ల దందా నిలుపుదల చేయాలని సిపిఎం జగదాంబ జోన్ కమిటీ కన్వీనర్ ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం పూర్ణామార్కెట్ వద్ద జరిగిన చిల్లర వర్తకుల సభలో ఆయన మాట్లాడుతూ గతంలో పూర్ణామార్కెట్ లోపల, బయట ఆశీలు నేరుగా జివిఎంసి అధికార్లు రూ.20 చొప్పున వసూలు చేసేవారన్నారు. ఇప్పుడు కాంట్రాక్టర్‌కు అప్పగించడంతో ఆశీల వసూళ్ల దందా మొదలైందన్నారు. టెండరు వేసి దక్కించుకున్నవారు లోపల,బయట అధిక మొత్తంలో అక్రమంగా ఆశీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. రూ.20 ఉండే ఆశీలుకు రూ.200కు పైగా వసూలు చేస్తున్నారని వివరించారు. జివిఎంసి టెండరులో ప్రతిపాదన పెట్టిన రేట్లుతో మార్కెట్ వద్ద బోర్డు పెట్టి, వసూలు జరిగేలా జివిఎంసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెత్తందారులను అరెస్టు చేయాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో ప్రభుత్వ స్థలంలో దళిత యువత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే సహించలేని పెత్తందారులు విగ్రహాన్ని తొలగించడమే కాకుండా, దళితులపై దాడులు చేశారని, వారిని సాంఘిక బహిష్కరణ చేశారని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షుడు వై.నూకరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బహిష్కరణ గురైన వారికి ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకులు, అందకుండా కట్టడి చేశారని, వారి ఆదేశాలను ధిక్కరిస్తే దుకాణదారులకు రూ.6 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారని పేర్కొన్నారు. దాడులు, సాంఘిక బహిష్కరణలు చేసిన పెత్తందారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండాకఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# మెయిన్ రోడ్డు విస్తరణ

### భవనాలు కోల్పోతున్న వారిలో ఆందోళన



విస్తరణతో తెగిపోయిన ఇళ్ళు

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** పాత నగరంలోని మెయిన్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు) విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. అయితే అధికారులు ఆశించనంత వేగంగా ఈ పనులు జరగలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం జివిఎంసి అధికారులు మెయిన్ రోడ్‌లోని భవనాలను తొలగించే పనులను చేపట్టారు. యజమానులకు తెలియకుండానే, ఉదయం నుంచే భవనాలను తొలగించే పనులను చేపట్టడంతో, యజమానుల్లో ఆందోళన మొదలైంది. జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును 100 అడుగుల వెడల్పుతో విస్తరణ చేయాలని ఐదేళ్ల క్రితం నిర్ణయించారు. అదే జరిగితే రోడ్డుకు అటు ఇటు ఉన్న 438 నిర్మాణాలకు నష్టం జరుగుతుందని, ప్రభుత్వం రూ.350 కోట్లు పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేశారు. రోడ్డు విస్తరణలో నిర్మాణాలను కోల్పోతున్న బాధితులతో పలుమార్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అప్పటిలో సమావేశాలు నిర్వహించారు. 100 అడుగుల విస్తరణకు ఈ ప్రాంతంలో నిర్మాణాలు కోల్పోతున్న వారు అంగీకరించలేదు. దీంతో 80 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణకు అధికారులు సన్నాహాలు చేశారు. దీనికి కూడా బాధితుల నుంచి అంగీకారం లభించలేదు. ఈ నేపథ్యంలో 2019లో అసెంబ్లీ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడటం జరిగింది. దీంతో మరోసారి మెయిన్ రోడ్డు విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. పలుమార్లు జరిపిన సమావేశాల నేపథ్యంలో నిర్మాణాలు కోల్పోతున్న వారి అభ్యర్థనలను పరిగణలో తీసుకొని 80 అడుగులకు బదులు, 60 అడుగుల వెడల్పుతో విస్తరణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. దీంతో నష్టపరిహారంగా చెల్లించాల్సిన సొమ్ము రూ.350 కోట్లకు బదులుగా రూ.80 కోట్లకు తగ్గింది. 60 అడుగుల విస్తరణకు నగదు రూపంలో ఈ సొమ్మును చెల్లించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నగదు ఇచ్చే బదులు నిర్మాణాలు కోల్పోతున్న వారికి టిడిఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్ మెంట్ రైట్) ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇదే అంశాన్ని నిర్మాణాలు కోల్పోతున్న వారితో చర్చించారు. టిడిఆర్ తీసుకోవడానికి అధిక శాతం మంది అంగీకరించగా, కొంతమంది అంగీకరించలేదు. టిడిఆర్ 4 రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పూర్వ రంగంలో జివిఎంసి జోన్ 4 అధికారులు నిర్మాణాలు కోల్పోతున్న వారికి నోటీసులు జారీ చేశారు. ఇందుకు ఆమోదం తెలిపిన వారి నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. కొందరైతే ఆమోదం తెలపలేదు. అయినప్పటికీ రోడ్డు విస్తరణకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం చెప్పిన మేరకు టిడిఆర్ తీసుకోవడానికి అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసినవారి నిర్మాణాలను, ఎవరికి వారే తొలగించుకుంటే, తొలగించిన భాగం కాకుండా మిగిలిన భవనం పాడవకుండా ఉంటుందని అధికారులు తెలిపారు. అయినప్పటికీ వారిలో స్పందన రాకపోవడంతో, జివిఎంసి అధికారులే భవనాలను తొలగించే పనులను చేపట్టారు. పలు అభ్యంతరాలు నడుమ సుమారు 600 మీటర్ల పొడవున 60 అడుగుల వెడల్పుతో, రోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం సాగుతున్నాయి. అనుకున్న విధంగా రోడ్డు విస్తరణ జరిగితే 250 భవనాలకు నష్టం జరుగుతుంది.

## మహిళా వ్యతిరేకి జగన్ : అనిత

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా వ్యతిరేకి అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత ఆరోపించారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో మహిళలు అవమానాలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న అందరినీ తల్లులు, అక్క, చెల్లెమ్మలని జగన్ అంటాడు కాని అదే అక్క చెల్లెమ్మలను తిట్టిస్తున్నాడని ఆరోపించారు. విశాఖ ఎంపీ భార్యను కిడ్నాప్ చేసి రెండు రోజులు బంధిస్తే జగన్ నోరు పెగలలేదన్నారు. ఈ సంఘటనతో గుట్టుచప్పుడు లేకుండా మంత్రి, ఎంపీలు గన్ లైసెన్స్‌లు పెట్టుకున్నారని విమర్శించారు. హై సెక్యూరిటీ ఉన్న మంత్రి అమర్నాథ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## 30న ఓటిటిలో జూన్ పోతే జులై గాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** మహి మూవీస్ బ్యానర్‌పై మురళి కిలాడీ దర్శకత్వంలో విశాఖపట్నం కళాకారులతో రూపొందించిన 'జూన్ పోతే జులై గాలి' చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియోతో సహ ఒకేసారి 7 ఓటిటీల ద్వారా ఈనెల 30వ తేదీన విడుదల చేస్తున్నట్లు చిత్ర దర్శకుడు తెలిపారు.


**శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం జిల్లా.**
**ఆర్.సి.నెం : సి3/01/2022, తేది.27.06.2023**

**తాత్కాలిక బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది.30.06.2023 ఉదయం గం॥ 11:00లకు కొండ దిగువ దేవస్థానం కార్యాలయం నందు (తేది.01.07.2023 నుండి తేది.31.07.2023 వరకు) ఒక నెల రోజులకు ఈ క్రింది తెలిపిన వివిధ లైసెన్సు హక్కులకు తాత్కాలిక బహిరంగ వేలం నిర్వహించబడును. 1) కొండపైన సన్నిధి ఫలాలు 2) సెల్ ఫోన్స్ మరియు కెమేరాలను భద్ర పరిచుకొనుటకు 3) గోపాలపట్నం పెట్రోల్ బంకు వద్ద బుధవారం సంత మినహా మిగిలిన రోజులలో ఆశీలను వసూలు చేసుకొనుటకు 4) గురువారం సంత యందు ఆశీలను వసూలు చేసుకొనుటకు 5) పైడితల్లమ్మ, బంగారమ్మ అమ్మవార్ల ఆలయం వద్ద కొబ్బరి ముక్కలు, చీరలు, రవికలు ప్రోగు చేసుకొనుటకు 6) శ్రీ స్వామి వారి వరాహ పుష్కర్ణి వద్ద కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు. **పూర్తి వివరములకు కార్యలయము నందు లేదా సెల్ నెం : 9885054588, 7981056655 ద్వారా తెలుసుకొనవలెను.**

సం/-వి.త్రినాధరావు
కార్యనిర్వాహణాధికారి

**శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం,**
**విశాఖపట్నం జిల్లా. ఆంధ్రప్రదేశ్ : ఫోన్ నెం. 08912764949**
**Website www.simhachalamdevasthanam.net**
**Email : endow-eosvlnsd@gov.in, jc_eo_simhachalam@yahoo.co.in**

**సీల్డ్ కొటేషన్ టెండర్ ప్రకటన**
**ఆర్.సి.నెం. ఇ1/2790/2019 తేది.27.06.2023**

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామి వారి గిరి ప్రదక్షిణ సందర్భంగా (1) రెండవ ఘాట్ రోడ్ వద్ద స్వామి వారి టెంపుల్ నమూనా ఏర్పాటు చేయుట కొరకు (2) హ్యాండ్ హెల్డ్ మెగా ఫోన్స్ 10 నెం. సప్లయి చేయుట కొరకు సీల్డ్ కొటేషన్ కోరబడుచున్నవి.

షెడ్యూల్ జారీ చేయు తేది. 28.06.2023 నుండి తేది. 30.06.2023 వరకు
షెడ్యూల్ దాఖలు చేయు ఆఖరి తేది. 30.06.2023 సాయత్రం వరకు 04.00 వరకు
సీల్డ్ కొటేషన్లు తెరుచు తేది. 30.06.2023 సాయత్రం వరకు 04.30 గం.లకు
పై పనికి గాను పేపర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పిలువడమైనది.
Website : www.simhachalamdevasthanam.net

సం/-వి.త్రినాధరావు
కార్యనిర్వాహణాధికారి



**IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM. O.S 7/2022**

**Between:**
**Mula Chiranjeevulu** ...Plaintiff
**And:**
**1. Mula Simhachalam** ...Defendant No.1
**2. Mula @ Kaviti KanakaMahalaxmi**
**3. Mula @ Namballa Rudraveni**
...Proforma Defendants No.2 & 3.
**Defendant No-3:**
**Mula @ Namballa Rudraveni,** W/o. Jagadeswara Rao, Hindu aged about 37 years, R/o. Plot No.216, Dharma SakthiNagar, Sector-3, MVP colony, Visakhapatnam, AP - 530017.

**NOTICE**

Please take this notice that the above matter is posted to 13/07/2023 for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **13/07/2023 at 10.30 A.M.** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

**// By Court Order //**

**D.T.MANI CHANDAN**
**Advocate for Plaintiff**
**Srikakulam.**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT ANAKAPALLE. O.S. 376 of 2021**

**Between:**
Mathumalli Venkata Lakshmipathi Raju ... Plaintiff.
**And:**
Cheekati Venkata Prasad ... Defendant.
**To,**
**Defendant :**
Cheekati Venkata Prasad S/o Satyanarayana, Employee in Visakhapatnam Steel Plant, residing at D.No.6-16, Plot No.7, Sri Ram Nagar, Lankelapalem, Parawada Mandal, Visakhapatnam District.

**SUIT SUMMONS**

The Plaintiff filed the above suit for recovery against the defendant for an of an amount Rs.13,12,533 /- (Rupees Thirteen Lakhs Twelve Thousand Five Hundred and Thirty Three Only), and for other reliefs and the above suit stands posted to dt.14-07-2023 for your appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on Date 14-07-2023** the matter will be proceded in your absence.

**J.MALLIKARJUNA RAO**
Advocate,
Anakapalle,
Anakapalle, Dt.27-06-2023. **94407 20919.**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT ANAKAPALLE. I.A.496/2021 in O.S. 376 of 2021**

**Between:**
Mathumalli Venkata Lakshmipathi Raju ... Petitioner / Plaintiff.
**And:**
Cheekati Venkata Prasad ... Respondent / Defendant.
**To,**
**Respondent :**
Cheekati Venkata Prasad S/o. Satyanarayana, Employee in Visakhapatnam Steel Plant, residing at D.No.6-16, Plot No.7, Sri Ram Nagar, Lankelapalem, Parawada Mandal, Visakhapatnam District.

**I.A. NOTICE**

The Petitioner filed the above I.A. 496/2021 for attachment of retirement benefits of the Respondent as the Respondent executed a promissory note in favour of Petitioner for an amount Rs.8,00,000 /- (Rupees Eight Lakhs Only) along with interest and for other reliefs and the above I.A. stands posted to **dt.14-07-2023** for your appearance.

Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10.30 A.M. on Date 14-07-2023** the matter will be proceeded in your absence.

**J.MALLIKARJUNA RAO**
Advocate,
Anakapalle,
Anakapalle, Dt.27-06-2023. **94407 20919.**



**IN THE HONOURABLE COURT OF THE IIND ADDL. SENIOR CIVIL JUDGE : AT VISAKHAPATNAM O.S.No.1551 OF 2016**

**Between:**
Seepana Lakshminarayana S/o.Late Ramanna, Hindu, aged 56 years Residing at D.No.39-22-76, Kalinga Nagar, Madhavadhara,Visakhapatnam ...Plaintiff
**And:**
1.P.Venkata Appa Rao, S/o. Late Appala Naidu, Hindu, aged about 65 years, residing at D.No.33-7-14/33, Bazar Street, Allipuram, Visakhapatnam-4.
2 Pilla Venkata Appa Rao (died)
3. Pilla Kumar, S/o. Late Appa Rao Hindu, residing at Allipuram, Visakhapatnam-4
(D.2 and D3 are added as per orders in I.A.373 OF 17 dt 15.04.2019)
4 .Pilla Vijaya Lakshmi W/o. Late Pilla Venkata Appa Rao, Hindu, aged 57 years, D.No.33-7-13/3, Bazar Street, Allipuram, Visakhapatnam-4.
5. Pilla Ramakrishna S/o.Late Pilla Venkata Appa Rao, Hindu, aged 38 years, Rest –do-
6. Yellapu Suvarna W/o. Yellapu Ramesh Babu, D/o. late Pilla Venkata Appa Rao, Hindu, aged 45 years, residing at D.No.33-16-1, Gavara Street, Allipuram, Visakhapatnam. ...Defendants.
(D4 to D.6 are added as per orders in I.A.No.1174/2022 dt 12.10.2022)

**NOTICE**

**Summons to the Defendants No. 4 & 5**
D.4.Pilla Vijaya Lakshmi W/o. late Pilla Venkat Appa Rao, Hindu, aged 57 years, residing at D.No.33-7-13/3, Bazar Street, Allipuram, Visakhapatnam-4.
D.5.Pilla Ramakrishna S/o. Late Pilla Venkata Appa Rao, Hindu, aged 38 years, residing at D.No.33-7-13/3, Bazar Street, Allipuram, Visakhapatnam-4.

**PUBLICATION / NOTICE**

Please take notice that the above numbered O.S.No.1551 of 2016 filed by the Plaintiff against you a) for permanent injunction restraining the defendants, their men and agents from ever interfering with the peaceful possession and enjoyment of the plaintiff over the schedule property in any manner whatsoever. b) for costs of the suit, and c) for such other relief or reliefs..

The same was stands posted for your notice and appearance, on **10.07.2023 at 10.30 a.m.** and to file objections/claim what so ever, in person or through Advocate, failing which , the matter will be decided by the Hon'ble Court in your absence

**(BY ORDER OF THE HONOURABLE COURT)**

**BHAMIDIPATAI RAMESH BABU**
Advocate
D.No.11-49/14, Ayyapanagar, Kommadi Junction, Near N.H-5, Madhurawada Post, Visakhapatnam-530048..
**Cell No.:9849234984.**

## 14న పెట్రోల్ బంక్ బహిరంగ వేలం

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి ఐదో జోన్ పరిధిలోని కాన్వెంట్ జంక్షన్ వద్ద నున్న పెట్రోల్ బంక్ ( పాత ఐఒసిఎల్ బంక్) నిర్వహణకు వచ్చేనెల 14న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఐదో జోన్ కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జ్ఞానాపురంలోని జివిఎంసి జోనల్ కార్యాలయంలో నిర్వహించే బహిరంగ వేలానికి ఔత్సాహికులు హాజరు కావొచ్చని సూచించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన ప్రకారం వేలం పాట ఖరారు చేస్తామని, పాట ఖరారైన వెంటనే వేలం సొమ్ములో నాలుగో వంతు మొత్తాన్ని జిఎస్‌టితో కలిపి డిడి లేదా, బ్యాంకు గ్యారెంటీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఐదో జోనల్ కార్యాలయంలో పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

## తల్లిదండ్రుల కమిటీ సమావేశం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి టిపిటి కాలనీ ఎన్ఎంసి హైస్కూల్‌లో తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు హెచ్ఎం రాంప్రసాద్ తెలిపారు. గడచిన నాలుగేళ్లలో విద్యావిధానంలో మార్పులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న విద్యాసంక్షేమ పథకాల అమలుపై చర్చించామన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలను స్వీకరించామన్నారు. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రఘు, సభ్యులు ఇందిర, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, విద్యా సెక్రటరీ రాజేష్ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ప్రధాన కమిషనర్ సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు మూడో జోన్ పరిధిలోని ఎంవిపి కాలనీ అప్పుఘర్ నుంచి సీతమ్మధార వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించినట్లు టిపిఒ తేజ తెలిపారు. వచ్చేనెల 2న సింహాచలేశుని గిరి ప్రదర్శన నేపథ్యంలో కాలినడక భక్తులకు ఆటంకం లేకుండా ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి, క్లియర్ చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రణాళిక అధికారి డిసిపి నరేంద్ర, ఎసిపి శాస్త్రి, టిపిఎస్ అనిత ప్లానింగ్ సెక్రెటరీలుపాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 47వ వార్డు రాంజీ ఎస్టేట్, సమతానగర్‌లో లక్ష్మీ గణపతి దేవాలయం పంచమ వార్షికోత్సవాన్ని లక్ష్మీ గణపతి దేవాలయం ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర ఛైర్మన్ కె.కె.రాజు 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి స్వామిని దర్శించుకున్నారు .అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్నారు. జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, కొరిబిల్లి విజయ్, గురువోజీ, నాగేశ్వరరావు, బి.రాము, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెషిన్ లెర్నింగ్‌పై 'గీతం'లో ఎఫ్‌డిపి

ప్రజాశక్తి- మధురవాడ : మెషిన్ లెర్నింగ్‌పై అధ్యాపకులకు, పరిశోధకులకు అవగాహన కల్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారంరోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) మంగళవారం ప్రారంభమైంది. ఐఐటి గౌహతి సంయుక్త ఆధ్వర్యాన గీతం వర్సిటీ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐఐటి గౌహతి ప్రొఫెసర్ డాక్టర్ గౌరవ త్రివేధి మాట్లాడుతూ, విఎల్ఎస్ఐ, కంప్యూటర్ రంగాలలో మెషిన్ లెర్నింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్ మాట్లాడుతూ ఇమేజ్ ప్రోసెసింగ్‌లో మెషిన్ లెర్నింగ్ ప్రాధాన్యతను వివరించారు. ఇఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ జెబి.సెవెన్లైన్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీనివాసరావు మాట్లాడారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : 33/11 కెవి జూపార్కు విద్యుత్ ఫీడర్ నిర్వహణ, మరమ్మతు పనుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఇందిరానగర్, ఆదర్శనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ ఎఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

# 1న భీమిలిలో టిడిపి బస్సుయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న రాజుబాబు

ప్రజాశక్తి -భీమునిపట్నం : రాజమహేంద్రవరం మహానాడులో అధినేత చంద్రబాబు ప్రకటించిన తొలి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'భవిష్యత్‌కు గ్యారెంటీ ' పేరుతో టిడిపి చేపట్టిన బస్సు యాత్ర వచ్చేనెల ఒకటిన భీమిలి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని, దీన్ని జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ నేతల సమావేశంలో మాట్లాడుతూ, వైసిపి అరాచక పాలనలో పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు

**బస్‌యాత్ర రూట్ షెడ్యూల్**

జులై 1న భీమిలి నియోజకవర్గంలో ప్రవేశించి టిడిపి భవిష్యత్ గ్యారెంటీ బస్‌యాత్ర జివిఎంసి 5,6,7 వార్డుల్లో ఉన్న ఎండాడ, రుషి కొండ, వాంబే కాలనీ, ఐటి సెజ్, 4వ వార్డు బీచ్ రోడ్డు, మంగామారి పేట, మూడవ వార్డు బోయివీధి, డెక్కతిపాలెం, రెండోవార్డు బొగ్గు రోడ్డు మార్గంలో చిట్టివలస జ్యూట్ మిల్లు, ఒకటో వార్డు తగరపువలస జంక్షన్ మీదుగా ఆనందపురం జంక్షన్‌కు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటుందన్నారు. అక్కడనుంచి సాయంత్రం 6 గంటలకు పద్మనాభం చేరుకుని అక్కడే పల్లెనిద్ర ఉంటుందన్నారు. సమావేశంలో పార్టీ నియోజక వర్గ పరిశీలకులు కోట్ని బాలాజీ, కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, నాయకులు డిఎఎన్ రాజు, ఎస్ అప్పారావు, పాశ ర్ల ప్రసాద్, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాస్, బోయి వెంకటరమణ, పాసి నరసింగరావు, యరబాల అనిల్ ప్రసాద్ పాల్గొన్నారు

# పలుచోట్ల గడపగడపకూ...

సీతమ్మధార : 53, 54 వార్డుల పరిధిలో శివనగర్, సాయినగర్ ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు , ఆయా వార్డుల కార్పొరేటర్లు బర్కత్ అలీ, చల్లా రజినితో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వసంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ, ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకోవాలని, అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్ పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బ్రోచర్ ఇస్తున్న కెకె.రాజు

తగరపువలస : మండలంలోని మూలకుద్దు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వ సంక్షేమ లబ్ధి బ్రోచర్లను ప్రజలకు అందించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మూలకుద్దు సర్పంచ్ కొల్లి పార్వతి, ఉపసర్పంచ్ కొయ్య రామకృష్ణా రెడ్డి, దాకమర్రి, సింగనబ ద సర్పంచ్‌లు చెల్లూరి పైడప్పుడు, వైసిపి నేతలు ఎంపి రమణ, కోటిరెడ్డి ఎంపిడిఒ పి. వెంకటరమణ పాల్గొన్నారు

# సత్వర వైద్యంతో పక్షవాతం నుంచి ఉపశమనం

## కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో రోగికి ప్రత్యేక చికిత్స

ప్రజాశక్తి -గాజువాక : పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ లాంటివి వచ్చినప్పుడు సకాలంలో గుర్తించి, సత్వరమే వైద్యసేవలు అందిస్తే పూర్తిస్థాయిలో కోలుకోవచ్చని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ సిహెచ్ విజయ్ తెలిపారు. ఇటీవల విశాఖకు చెందిన 40ఏళ్ల వ్యక్తికి పక్షవాతం వచ్చిన వెంటనే సంబంధీకులు సకాలంలో ఆసుపత్రిలో చేర్చడంతో రోగికి సరైన చికిత్స అందించడంతో అతి తక్కువ సమయంలోనే ఆ రోగి పూర్తిస్థాయిలో కోలుకున్నాడన్నారు. దీనికి సంబంధించిన వివరాలను డాక్టర్ విజయ్ వెల్లడించారు.


చికిత్స అనంతరం కోలుకున్న పక్షవాతం రోగి అప్పారావు

విశాఖ నగరానికి చెందిన 40 ఏళ్ల వయసున్న జి.అప్పారావు వ్యక్తికి పక్షవాతం రావడంతో స్పృహకోల్పోయాడు. గమనించిన కుటుంబసభ్యులు కేవలం మూడు గంటల్లోగానే కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చేర్పించడంతో ఇక్కడి వైద్యులు పరీక్షించి, కుడి కాలు గణనీయంగా బలహీనపడినట్లు గుర్తించారు. దాంతో ఎంఆర్ఐ పరీక్ష చేయగా, ఎడమవైపు మిడిల్ సెరెబ్రల్ ఆర్టెరీ (ఎంసిఎ) దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. గోల్డెన్ అవర్‌లోగానే రోగిని ఆసుపత్రికి తీసుకురావడంతో, ముందుగా పక్షవాతం ప్రభావాన్ని తగ్గించేందుకు థ్రాంబోలిటిక్ ఏజెంట్ ఇంజెక్షన్ ఇచ్చామని, దాంతో రోగిలో కొద్దిపాటి మెరుగుదల కనిపించిందన్నారు.. వెంటనే క్యాథ్‌ల్యాబ్‌కు తరలించి, అక్కడ కన్సల్టెంట్ న్యూరో, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ వెంకటేష్ పోతుల ఆధ్వర్యంలో మెకానికల్ థ్రాంబెక్టమీ ప్రక్రియ ద్వారా మెదడులోని రక్తనాళాల్లో ఏర్పడిన గడ్డలను తొలగించామన్నారు. . దాంతో రోగి 24 గంటల వ్యవధిలోనే పూర్తిస్థాయిలో కోలుకున్నారు. ఐదు రోజుల పాటు పర్యవేక్షణ, తదుపరి చికిత్సలు అందించి, డిశ్చార్జి చేశామని డాక్టర్ విజయ్ తెలిపారు.

# జగన్నాధరావుకు ఎయు డాక్టరేట్


విసి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న జగన్నాథరావు

ప్రజాశక్తి -ములగాడ : ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 'వెల్డ్ జాయింట్స్'పై పరిశోధన చేసిన కెఎస్. జగన్నాధరావుకు డాక్టరేట్ లభించింది. ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి జగన్నాధరావు డాక్టరేట్ ధ్రువీకరణను అందుకున్నారు. ఆచార్య ఇంజేటి నిరంజన్‌కుమార్ ఆధ్వర్యంలో మెరైన్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్య నిరంజన్ కుమార్, డాక్టర్ బి.హెచ్.నగేష్‌ల పర్యవేక్షణలో జగన్నాధరావు సమర్పించిన థీసెస్‌కు డాక్టరేట్ పురస్కారం అందజేశారు. జగన్నాధరావును మెరైన్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, నౌకాదళ అధికారులు, మేధావులతోపాటు ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి తదితరులు అభినందించారు. ప్రస్తుతం జగన్నాధరావు సింగపూర్‌లో పనిచేస్తున్నారు. తనకు పిహెచ్‌డి లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బంగారమ్మ పండగ

ప్రజాశక్తి- సింహాచలం: ఆదివరం గ్రామ దేవత పైడితల్లమ్మ సోదరి బంగారమ్మ వార్షికోత్సవ పండుగను మంగళవారం గ్రామస్తులు దేవస్థానం అధికారులు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా బంగారమ్మకు సింహాచలం దేవస్థానం తరపున ఇఒ త్రినాధరావు పట్టు వస్త్రాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు అమ్మవారికి పసుపు కుంకాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని దేవస్థానం అధికారులు అందజేశారు.

## గిరి ప్రదక్షిణ ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి- సింహాచలం: వచ్చేనెల రెండో తేదీన నిర్వహించనున్న గిరి ప్రదక్షిణ జరిగే 32 కిలోమీటర్ల ప్రాంతాలను ఆలయ ఇఒ త్రినాధరావు సిబ్బందితో కలిసి పరిశీలించారు తొలి పావంచా వద్ద భక్తులు కొబ్బరి కాయలు కొట్టే ప్రదేశాన్ని పరిశీలించి, భక్తులు బయటకు వెళ్లే వీలు కల్పించాలని సూచనలు చేశారు.

## అనధికార నిర్మాణం తొలగింపు

ప్రజాశక్తి - ఆరిలోవ : 12వ వార్డు పెదగదిలి సంతపాలెం వద్ద అనధికారికంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తును జివిఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం తొలగించారు. 15 రోజుల క్రితం అదే ప్రాంతంలో అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తులను కూడా జివిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల ఆదేశాల మేరకు తొలగించిన సంగతి తెలిసిందే. ఇపుడు అనధికారింగా నిర్మించిన అదనపు అంతస్తును తొలగించారు.

## విశాఖపట్నం-బెంగళూరు కాంట్ రైళ్ల సేవల పొడిగింపు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : విశాఖపట్నం-బెంగళూరు కాంట్ మధ్య ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగించాలని ఈస్ట్‌కోస్ట్ రైల్వే నిర్ణయించింది. 08543 విశాఖపట్నం-బెంగళూరు కాంట్ వారాంతపు ప్రత్యేక రైలు జులై 2 నుంచి జులై 30వ తేదీ వరకు ప్రతి ఆదివారమూ మధ్యాహ్నం 15:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరు కాంట్ చేరుకుంటుంది. 08544 బెంగుళూరు కాంట్ విశాఖపట్నం వారాంతపు ప్రత్యేక రైలు జులై 3 నుంచి జులై 31వ తేదీ వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 15.50 గంటలకు బెంగళూరు కాంట్ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 13.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్ళు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కుప్పం, బంగారుపేట, బెంగళూరు కెనకపట్నం, కృష్ణరాజపురం మీదుగా ప్రయాణిస్తాయి.

## విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

### 30న సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన నిరసన



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

**ప్రజాశక్తి -తగరపువలస** : వినియోగదారులపై రకరకాలుగా వేస్తున్న విద్యుత్ ఛార్జీల భారాన్ని తక్షణమే తగ్గించాలని సిపిఎం, సిపిఐ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతల సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళనకు సన్నాహకంగా నిర్వహించిన సమావేశంలో సిపిఎం, సిపిఐ నేతలు ఆర్ఎస్ఎన్ మూర్తి, అల్లు బాబూరావు మాట్లాడుతూ, ట్రూఅప్, సర్దుబాటు ఇతరత్రా పేర్లతో వినియోగదారులకు ఛార్జీల భారాన్ని మోపి, పంపిణీ సంస్థలకు అనుకూలంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలను వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. ఎపుడో పదేళ్ల క్రితం వాడినవ విద్యుత్‌కు ఇపుడు సర్దుబాటు ఛార్జీలు వడ్డించి, వసూలు చేయడం దుర్మార్గమని, గుట్టుచప్పుడు కాకుండా వేస్తున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 30న నిరసన చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు భాగం లక్ష్మి, కె రాంబాబు, ఎం అప్పలరాజు పాల్గొన్నారు

## విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

**ప్రజాశక్తి -గాజువాక :** గాజువాక ఎవికె కళాశాల వద్ద మంగళవారం విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఎవికె కళాశాలలోని ఇంటర్ చదువుతున్న తమ పిల్లలను గాజువాకలోని వేరే కళాశాలకు బదిలీ చేస్తున్నారన్నారు. అక్కడ కళాశాల యాజమాన్యం తాము చెల్లించిన కాలేజీ ఫీజులు రూ. 30 వేలు కాకుండా రూ.50 వేలు చెల్లించాలనడంతోపాటు పుస్తకాలు, ఇతరత్రా వేరేగా చెల్లించాల్సి ఉంటుందని చెప్పడంతో తాము రూ.70వేల వరకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంతపీజులు చెల్లించలేమంటూ ఆందోళన చేపట్టారు. పోలీసులు వచ్చి సద్ది చెప్పినప్పటికీ ఆందోళన కారులు వినకుండా సాయంత్రం వరకు ఆందోళన కొనసాగించారు. కాగా తమ కళాశాలలో తక్కువ మంది పిల్లలు చేరిన నేపథ్యంలో వారితో ఇంటర్ తరగతులు నిర్వహించలేమంటూ యాజమాన్యం చేతులెత్తేసింది.

## 'పోలవరం పోరుకేక'కు సంఘీభావం

### సిపిఎం ఆధ్వర్యాన వై.జంక్షన్‌లో రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం నేతలు

**ప్రజాశక్తి -తగరపువలస** :పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భీమిలి జోన్ కమిటీ నేతలు కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్రకు సంఘీభావంగా మంగళవారం స్థానిక వై జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు, నాయకులు ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అత్యంత కీలకమైన పునరావాసం కేవలం 11 శాతం మాత్రమే పూర్తయినా, ప్రభుత్వం మాత్రం 75 శాతం అయిపోయినట్లు చెప్పడం సరికాదన్నారు.అన్ని నిర్వాసిత గ్రామాల్లో సభలను నిర్వహించి, పునరావాసం, పరిహారంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటి ుు నాయకులు నీలాతి రాము, పల్లా పెంటరాజు, పల్లా పోతురాజు, బమ్మిడి రమణ పాల్గొన్నారు

### స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక వైఖరిపై

# ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటన

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

**ప్రజాశక్తి - ఉక్కునగరం :** స్టీల్‌ప్లాంట్ కార్మికులకు నూతన వేతనాల అమలులో యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు హెచ్చరించారు. మంగళవారం ఉక్కునగరంలోని యూనియన్ కార్యాలయంలో స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ సెయిల్‌లో అమలౌతున్న వేతన ఒప్పందానికి స్టీల్ యాజమాన్యం కుంటిసాకులు చూపుతూ, ఇక్కడి కార్మికులకు వేతన ఒప్పందం అమలు చేయకుండా మనోవేదనకు గురిచేస్తోందని విమర్శించారు. ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును సమకూర్చాల్సిన బాధ్యత యాజమాన్యానిదేనన్నారు. కార్మికుల జీతభత్యాలకు కర్మాగార లాభనష్టాలతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వ దాడిని ఐక్య ఉద్యమాలతో ఇప్పటికే ప్రతిఘటిస్తున్నామని, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు దాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె. అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే స్టీల్ యాజమాన్యం ఉత్పత్తిని తగ్గించి, నష్టాలు సృష్టిస్తోందని, దానికి కార్మికులను బలి పశువులు చేయాలని చూస్తోందని మండిపడ్డారు. యాజమాన్యం వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.



మాట్లాడుతున్న సిఐటియు నేత సిహెచ్.నర్సింగరావు

స్టీల్ సిఐటియు ప్రధానకార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ కార్మిక సంఘాలతో చర్చల్లో అరచేతిలో వైకుంఠం చూసే యత్నాలకు స్టీల్ యాజమాన్యం పాల్పడిందని విమర్శించారు.కార్మిక సంఘాల తీవ్ర ఒత్తిడితో ఈ ప్రతిపాదనను స్టీల్ మంత్రికి దృష్టికి మరలా తీసుకెళ్తానని హామీ ఇచ్చిందే తప్ప, అమలులో ఎటువంటి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కార్మికులను చైతన్యవంతం చేసి, పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్ అధ్యక్షత వహించిన సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షులు కెఎం శ్రీనివాస్, స్టీల్ డివిజన్ నేతలు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, కె గంగాధర్, పుల్లారావు, యు వెంకటేశ్వర్లు, మరిడయ్య, కెవి సత్యనారాయణ, డిఎస్‌విఎస్ శ్రీనివాస్, సిహెచ్.వెంకటరావు, డి సత్యనారాయణ, శశిరెడ్డి, రామచంద్రరావు, రమణమూర్తి, అరుణ్, పవన్, కె బాలశౌరి, వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో అర్హులకు మేలు



మాట్లాడుతున్న వైసిపి యువనేత తరుణ్‌కుమార్

**ప్రజాశక్తి- సీతమ్మధార :** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోని వారికి లబ్ధి చేకూరుతుందని 44వ వార్డు వైసిపి యువనేత బాణాల తరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జివిఎంసి 44వ వార్డు పరిధిలోని 238, 239, 240 సచివాలయల్లో జగనన్న సురక్షపై వాలంటీర్లు, గృహ సారధులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చేనెల ఒకటి నుంచి సచివాలయ క్లస్టర్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అవసరాలను, సమస్యలను గుర్తించాలని, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ లబ్ధి చేకూర్చాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలో పుట్టిన జగనన్న సురక్ష సక్రమంగా నిర్వహిస్తే అర్హులందరికీ మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, ట్రైనింగ్ క్యాంప్ నిర్వాహకులు సందీప్ పాల్గొన్నారు.

### బ్రెయిన్‌డెడ్ యువకుని అవయవాలతో

## నలుగురికి ప్రాణదానం



మృతదేహానికి ఆసుపత్రి సిబ్బంది నివాళి, అనిల్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

**ప్రజాశక్తి -గాజువాక** : బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాలను దానం చేయడం ద్వారా నలుగురికి ప్రాణదానం చేసిన ఘటన మంగళవారం షీలానగర్ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో చోటుచేసుకుంది.వివరాలివి.. దువ్వాడకు చెందిన అనిల్ కుమార్ (21) వారం వెల్డింగ్ షాప పని ముగించుకొని, సాయంత్రం సబ్బవరం వెళుండగా పాపయ్యపాలెం వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన అనిల్‌కుమార్‌ను షీలా కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. యువకుని తల్లిదండ్రులు రామలక్ష్మి గోవిందు మాట్లాడి అవయవ దానంపై అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో అనిల్‌కుమార్ కిడ్నీని నగరంలోని ఒక ఆసుపత్రికి, ఊపిరితిత్తులను హైదరాబాద్‌కు, మరో కిడ్నీతోపాటు కాలేయాన్ని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు సేకరించారు.వీటి ద్వారా మరో నలుగురికి ప్రాణదానం చేయనున్నారు.

## గ్రీవెన్స్‌లో సమస్యల పరిష్కారం



సమస్యలను వింటున్న కెకె.రాజు

**ప్రజాశక్తి- సీతమ్మధార** : ఉత్తర నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త కెకె.రాజు గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోనులో సంప్రదించి పరిష్కరించారు. మిగతా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్, అల్లు శంకరరావు, మాజీ కార్పరేటర్లు బాక్సర్ రాజు, కె.వెంగళరావు, కార్పరేటరు కె.అనిల్‌కుమార్ రాజు పాల్గొన్నారు.

### పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్రకు

# సంఘీభావ నిధి సేకరణ

**ప్రజాశక్తి -పద్మనాభం** : పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్రకు మద్దతుగా మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. జోన్ సిపిఎం నేత రవ్వ నర్సింగరావు ఆధ్వర్యంలో సిపిఎం నేతల బృందం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద విరాళాల సేకరణ చేపట్గఆ, ఎంపిడిఒ విజయ్‌కుమార్, తహశీల్దార్, ఇతర కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు విరాళాలను అందజేశారు.

ఈ సందర్భంగా రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ, పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం, ప్యాకేజీ ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఏటా గోదావరి వరదల ముంపునకు గురౌతున్నా వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారానికి ఈ నెల 20న ఎటపాక నుంచి వచ్చేనెల 7 వరకు నిర్వాసితులంతా సిపిఎం పేరుతో పోరుకేక మహాపాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. సంఘీభావ నిధుల సేకరణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**మాధవధార :** పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్రకు సంఘీభావ నిధి సేకరణ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మాధవధార, మురళినగర్, కళింగనగర్ ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నేత కూన వెంకటరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం ఇళ్లు, భూములు, సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదన్నారు. నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం చెల్లించాలని, గోదావరి వరదల నుండి రక్షించడానికి ముందస్తు సహాయ చర్యలు చేపట్టాలని, ఏటా వరదల్లో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సనపల ఆంజనేయులు, సనపల అమ్మలు, కూన సత్యనారాయణ, సనపల నర్సింగరావు, బి.పాపారావు, గోండు లలిత పాల్గొన్నారు.



పద్మనాభంలో విరాళాల సేకరణలో సిపిఎం నేతలు



మాధవధారలో సిపిఎం సంఘీభావ నిధి సేకరణ



పెందుర్తిలో సంఘీభావ నిధి సేకరణలో సిపిఎం నేతలు

**పెందుర్తి** : 97వ వార్డు సుజాతనగర్ ప్రాంతాల్లో పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్రకు సంఘీభావ నిధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. సిపిఎం జోన్ కార్యదర్శి బి. రమణి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి వీడాలని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కేటాయింపులో కేంద్రం మొండిచేయి చూపడం దుర్మార్గమన్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో చేపడుతున్న మహాపాదయాత్రకు సంఘీభావంగా నిధి సేకరిస్తున్నట్లు వెల్లడించారు. సిఐటియు నాయకులు శంకరరావు, జి శంకరరావు అప్పలనాయుడుచ రమణ, మౌలాలి పాల్గొన్నారు

# 30న మహాధర్నాను జయప్రదం చేయండి

## ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పారావు, అప్పలరాజు

ప్రజాశక్తి- అనకాపల్లి

రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 30న విజయవాడలో జరిగే మహాధర్నాలో జిల్లా రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రి అప్పారావు ఎం.అప్పలరాజు పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో మూసి వేసిన తాండవ, ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి, ఆధునీకీకరించి నడిపించాలని కోరారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసిన రైతులకు వెంటనే బకాయిలు చెల్లించాలని, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు వేలం వేయాలనే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రాజెక్టు కోసం రైతుల దగ్గర సేకరించిన భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. పోలవరం ఎడమ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని, ఎడమ కాలువ ఎగువ భాగంలో గల భూములకు కూడా నీరు అందించే విధంగా డిజైన్ చేయాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు సేకరించిన రైతులకు ప్లాట్లు వెంటనే అప్పగించాలని కోరారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు భూ సాగుదార్లకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి జి.నాయనబాబు, ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, నాయకులు ఎస్.వి.నాయుడు, బుద్ద రంగారావు, బి.నాగేశ్వరరావు, కె.సత్యనారాయణ, నర్సింహులు, సాపిరెడ్డి నారాయణ మూర్తి, తాతారావు, అల్లు అప్పలరాజు, శరగడం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు



వరి విత్తనాలు అందజేస్తున్న ఎంపిపి జగన్మోహన్ తదితరులు

## వరి విత్తనాల విక్రయం ప్రారంభం

ప్రజాశక్తి- కె.కోటపాడు : కె.కోటపాడు రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలు విక్రయాన్ని ఎంపిపి రెడ్డి జగన్మోహన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వరి విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని సూచించారు. కొన్ని ప్రైవేటు డీలర్ల వద్ద నాణ్యతలేని విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. మండలానికి ఎంటియు 1121 రకం 317 క్వింటాళ్లు, హెచ్ఎంటియు 1064 రకం 21 క్వింటాళ్లు, 1061 రకం 22 క్వింటాళ్లు, స్వర్ణ 45 క్వింటాళ్లు, సాంబ మసూరి 144 క్వింటాళ్లు, సోనా మసూరి 57 క్వింటాళ్లు, ఆర్‌జిఎల్ 34 క్వింటాళ్లు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ ఎంపిటిసీ రాజేష్, దోకల అప్పలనాయుడు, వ్యవసాయ సహాయకులు వరహాలు దొర పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్య పేట మండలం వడ్డాది రైతు భరోసా కేంద్రం వద్ద ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపిపి దొండా లలితా నారాయణమూర్తి, రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ వర ప్రసాద్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశానికి ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం సిఇసి, ఎంఇసి గ్రూపుల్లో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు మిగిలి ఉన్న సీట్లు కోసం ఆయా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పదో తరగతి మార్కులు జాబితా, స్టడీ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు ఒరిజినల్ పట్టుకొని ఈ నెల 30న సబ్బవరం అంబేద్కర్ గురుకుల కళాశాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు.

## గురు పౌర్ణమికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : జూలై 3న జరగనున్న గురుపౌర్ణమికి స్థానిక శిరిడీ సాయిబాబా ధ్యాన మందిరంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా ఆలయ ఛైర్మన్ బొడ్డేడ వీరేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుండి సప్తహ కార్యక్రమం అఖండ జ్యోతి వెలిగించిన అనంతరం మొదలవుతుందని, వివిధ జిల్లాల నుండి వచ్చిన భక్తులతో సాయి నామ పారాయణం 8 రోజులపాటు జరుగుతుందని తెలిపారు. 3న గురుపౌర్ణమితో ముగుస్తుందన్నారు. అదే రోజు ఉదయం 5 గంటలకు కాకడ హారతి, బాబా వారి పల్లకి సేవ, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## బాలుర హైస్కూల్‌ను సందర్శించిన ఎంఇఒ

ప్రజాశక్తి - కశింకోట : కశింకోట బాలుర హైస్కూల్‌ను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి-2 సూర్యనారాయణ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగా తల్లిదండ్రులు సమావేశంలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆచంట రవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఇఒ -2 సూర్యనారాయణమూర్తి

## ఎన్‌టిపిసి సింహాద్రిలో ఆన్‌సైట్ ఎమర్జెన్సీపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి పరవాడ : మండలంలోని ఎన్టీపీసీ సింహాద్రిలో సంకల్ప్ బిల్డింగ్‌లో ఆన్‌సైట్ ఎమర్జెన్సీపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. అత్యవసర సంసిద్ధత, సిస్టమ్ పనితీరు, ఎన్‌డిఆర్ఎఫ్, సిఐఎస్ఎఫ్ అగ్నిమాపక, భద్రత వంటి వివిధ విభాగాల మధ్య సమన్వయంపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో పరస్పర సహాయ పథకం సభ్యులు, ఆర్ఐఎన్ఎల్ స్టీల్ ప్లాంట్, హిందూజా పవర్ ప్లాంట్ నుంచి ఇందులో పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంకల్ప్ భవనం పాక్షికంగా కూలిపోవడంతో బాధితులు భవనం లోపల చిక్కుకుపోవడంతో సంకల్ప్ వద్ద మాన్యువల్ కాల్ పాయింట్‌ని అనుకరించడం ద్వారా ఎన్‌డిఆర్ఎఫ్ బృందంతో పాటు సిఐఎస్ఎఫ్ ఫైర్ అండ్ సెక్యూరిటీ చిక్కుకున్న బాధితులను సకాలంలో గుర్తించి, రక్షించడంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం మాక్ డ్రిల్ బ్రీఫింగ్ సమావేశంలో ఎన్‌టిపిసి జిజిఎం.సంజయ్ కుమార్ సిన్హా, జిఎమ్ డిపి.పాత్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిఎమ్ సేఫ్టీ ఆర్ఐఎన్ఎల్ రామ్ ప్రసాద్, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్ శివ శంకర్ రెడ్డి, ఫ్యాక్టరీలకు చెందిన ప్రభాకర్, డిప్యూటీ కమాండెంట్, సిఐఎస్ఎఫ్ ఫైర్ అండ్ సెక్యూరిటీ తదితరులు పాల్గొన్నారు.



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను చిన్న తరహా వ్యాపార అభివృద్ధి సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఇ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మి నరసింహ కుమార్ అన్నారు. మండలంలోని తుమ్మపాల శారద వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి ప్రాంగణంలో 79 మంది చిన్న తరహా వాణిజ్య సంస్థల ఔత్సాహికులకు కి రెండు రోజులు శిక్షణ ఇచ్చారు. వ్యాపార అవకాశాలపై కేంద్ర ప్రభుత్వ వెబ్సైట్‌లో నూతనంగా వ్యాపార ప్రారంభం చేయాలనే ఆలోచన ఉన్న యువతి యువకులకు నమోదు చేయించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ కుమార్ మాట్లాడుతూ చిరుధాన్య పరిశ్రమలకు ప్రాసెసింగ్ యూనిట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూడిమడకలో ఉన్న టెక్నాలజీ సెంటర్ ద్వారా టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఎంబీఏ చదివిన యువతీ యువకులకు ఓడ, విమానాలకు సంబంధించిన స్పేర్ పార్టులు తయారీ సంస్థ శిక్షణ ఇచ్చి అనేక కార్పొరేట్ సంస్థలకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి ప్లేస్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కర్రి జోగినాయుడు, డిప్యూటీ డైరెక్టర్ కాలేబు, ఎంఎస్ఎంఈ మూర్తి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతి యువకులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న లక్ష్మీ నరసింహకుమార్

## దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలు, జర్నలిస్టులు, పిల్లలపై జరుగుతున్న దాడులను, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారందళిత ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, చట్టాలను అమలుపరచడంలో పాలక పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి పాలనలోనూ దాడులు, అత్యాచారం, హత్యలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. సాక్షాత్తు హైకోర్టు సమీపంలోనే ఒక న్యాయవాదిని హత్య చేయడానికి పూనుకోవడం జరిగిందన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, కెవిఎస్. సన్యాసిరావు, డిహెచ్‌పిఎస్ నాయకులు డిసిహెచ్.లోవరాజు, నరాల శెట్టి సత్యనారాయణ, పప్పల ఈశ్వరరావు, ఎస్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్ర

ప్రజాశక్తి- అనకాపల్లి : ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్ర బస్సును ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు సతీష్ మంగళవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక నర్సింగరావుపేట ఎంవీఆర్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభించిన ఈ ఉచిత బస్సు యాత్రకి చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీకి చెందిన పలువురు మహిళలు, భక్తులు బయలుదేరి వెళ్లారు. వీరు సింహాచలం, అన్నవరం, కనకమాలక్ష్మి ఆలయ దర్శనాలు చేసుకుంటున్నారని సతీష్ తెలిపారు. యాత్రలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రికి అల్పాహారం, తాగునీటి సదుపాయాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



తీర్థయాత్రకు బయలుదేరిన భక్తులతో ముత్యాల సతీష్

# బక్రీద్, తొలి ఏకాదశి ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- అనకాపల్లి

బక్రీద్, తొలి ఏకాదశి పర్వదినాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 29న హిందువులకు పవిత్రమైన తొలి ఏకాదశి, ముస్లిములకు పర్వదినమైన బక్రీద్ పండుగలు రెండు ఒకే రోజున ఉన్నందున ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా తమ స్వార్ధ ప్రయోజనాలకోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేసిన, వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గోవధ చేసినా, గోవులను అక్రమ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అనకాపల్లి జిల్లాలో నోడల్ ఆఫీసర్‌గా జిల్లా అదనపు ఎస్పీ పి సత్యనారాయణ రావును నియమించామన్నారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు సమాచారం ఉంటే వెంటనే 9440904392 నెంబర్‌కు ఫోన్ చేసి నోడల్ ఆఫీసర్ పి.సత్యనారాయణ రావుకి, లేదా అనకాపల్లి జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 9440904229కు, లేదా డయల్ 100కు, 112లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# టిడిపి తొలి మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక

టిడిపి మేనిఫెస్టోతో వైసిపికి వణుకు, గుబులు పట్టుకుందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. భవిష్యత్తు గ్యారంటీ బస్‌యాత్రలో భాగంగా గాజువాక కూడలిలో నిర్వహించిన బహిరంగ సభలో గంటా మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం, నాలుగేళ్లుగా ప్రజలను నరకం చూపించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మామూళ్ల కోసం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మళ్ళీ టోల్ గేట్ పెట్టించారని ఆరోపించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, గండి బాబ్జి, పీలా గోవింద సత్యనారాయణ, కోళ్ల లలిత కుమారి, ఎండీ నజీర్, పీలా శ్రీనివాసరావు, బొండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాస్, గొలగాని వీరరావ్ బుజ్జి, మొల్లి ముత్యాలరావు ప్రసాదుల శ్రీనివాసరావు, రాజ మండ్రి నారాయణ, సేనాపతి శంకర్రావు, పులి రమణారెడ్డి, మదంశెట్టి నీలాల బాబు,తోట రత్నం పాల్గొన్నారు.

**గంగవరం పోర్టుకు వెళ్లకుండా అడ్డగింత**

గంగవరం పోర్టుకు వెళ్లాలనుకున్న టిడిపి నేతలను పెదగంట్యాడ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ప్రస్తుతం పోర్టు కార్మికులు తమ వేతన సమస్యలపై ఆందోళన చేస్తున్న నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున బస్‌యాత్రను అనుమతించేది లేదని స్పష్టం చేయడంతో టిడిపి నేతలు వెనుదిరిగారు.



మాట్లాడుతున్న గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**కె.కోటపాడు :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో దోపిడీ విపరీతంగా పెరిగిందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిరంజీవిరావు ఆరోపించారు. 'భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి మండలంలోని కింతాడ పంచాయతీ శివారు కూండ్రపువానిపాలెంలో జరిగింది. టిడిపి మాడుగుల ఇన్‌ఛార్జి పివిజి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, కన్నూరు సూర్యనారాయణ, రొంగలి మహేష్, కన్నూరు నాగభూషణం, కశిరెడ్డి అప్పలనాయుడు, లెక్కల మల్లేశ్వర రావు, బత్తి వెంకటరమణ, సబ్బవరపు రామునాయుడు, జూరెడ్డి రాము, వెలగల పైడంనాయుడు, జేసీబీ నాయుడు, చీపురుపల్లి రామారావు, రుద్ర ఈశ్వరరావు పాల్గొన్నారు.

**టిడిపి బస్సు యాత్రకు విశేష స్పందన**

**అనకాపల్లి :** అనకాపల్లి జిల్లాలో టిడిపి బస్సు యాత్రకు విశేష స్పందన లభించిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో బస్సుయాత్ర, స్ట్రీట్ మీటింగులు, బహిరంగ సభలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు హారతులు పట్టి ప్రతి గ్రామంలోనూ స్వాగతించారని తెలిపారు.



ప్రజలతో మాట్లాడుతున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

## గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి - పరవాడ :** జివిఎంసి 79వ వార్డు దేశపాత్రునిపాలెం సచివాలయం 382 పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మహాలక్ష్మి నాయుడు, అంజి రెడ్డి, కర్రి వినోద్ కుమార్, డీవీ రమణ, పూర్ణానంద శర్మ, కొత్తూరు వెంకట రావు, పెరవ అప్పారావు, రేబాక నరేష్, శ్రీను, సిబి పి.ఈశ్వరరావు, జోనల్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

**వడ్డాది :** బుచ్చయ్యపేట మండలం వడ్డాది పెద్ద బజారు వీధి, ఎస్సీ కాలనీలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేపట్టారు. కళ్యాణ మండపం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, వర్షాకాలంలో గొడుగులు వేసుకొని భోజనాలు చేస్తున్నామని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యపురెడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విశాఖ డెయిరీ నిధులతోనైనా కళ్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. పలువురు మహిళలు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, డ్రైన్లు, త్రాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాంబాబు, వైసీపీ నేతలు నారాయణమూర్తి, ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో దళితులకు రక్షణ కరువు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన మాలల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం 23 సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే, వైసిపి వాటిని రద్దు చేసిందని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్ రెడ్డి పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ళ సురేంద్ర, కొణతాల రత్న కుమారి, సూరి సతీష్ కుమార్, ధనాల విష్ణు చౌదరి, ఆళ్ళ రామచంద్ర రావు, బవులవాడ ఎంపీటీసీ తోటాడ విజయ్, మాజీ ఎంపీటీసీ రేబాక ప్రసాద్, కాయల ప్రసన్న లక్ష్మీ, మోసా నూకరాజు పాల్గొన్నారు.

## లేగదూడల ప్రదర్శన, అవగాహన

**ప్రజాశక్తి-కశింకోట :** మండలంలోని తాళ్ళపాలెంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం లేగ దూడలు ప్రదర్శన, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కలగా లక్ష్మి, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు మాట్లాడుతూ ప్రతి పశువు, జీవాలకు పశు వైద్యుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.ప్రసాదరావు, ఏడ రామ్మోహనరావు, అసిస్టెంట్ డైరెక్టర్ బి సౌజన్య, కశింకోట, నరిసింగబిల్లి, కన్నూరుపాలెం పశువైద్య అధికారులు అల్లహన్స్ జార్జ్, సిహెచ్ చైతన్య మణి, దయానా వైసిపి నాయకులు లగిశెట్టి గణేష్, ఇందలి ముసలి నాయుడు, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభ నారాయణరావు, రైతులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి శ్రీధర్‌రాజు, చిత్రంలో ఎంపిపి లక్ష్మి

## గొర్రెలు, మేకల పెంపకందారులకు

# నాబార్డు రుణాలివ్వాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

గొర్రెలు, మేకల పెంపకందారులకు నాబార్డు నుండి రుణాలు ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఉరిగిటి శివసూర్యనారాయణ అధ్యక్షతన మంగళవారం స్థానిక అనకాపల్లి దొడ్డి రాము నాయుడు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ నేషనల్ కో-ఆపరేట్ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) వారు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా రుణాలు నిమిత్తం రూ.88 కోట్లు నిధులు విడుదల చేసి ఆరు నెలలైనా రాష్ట్ర ఫెడరేషన్‌కు ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేయడం దారుణమన్నారు. వెంటనే నిధులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఏటా 3 సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉన్నా వేయడం లేదన్నారు. గ్రామాల్లో చెరువులు, కాలువలు, గట్లు కొంతమంది ఆక్రమించుకొని గడ్డి మొక్కలు వేయడంతో గొర్రెలు, మేకలు మేపుకునేందుకు మేత స్థలాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 75 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తున్నారన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆదుకుంటామని చెప్పి, ఏ ఒక్క పథకం చేపట్టలేదని తెలిపారు. ఈ సమస్యలపై పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పినబోయిన అప్పారావు యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.దేముడు నాయుడు, సహాయ కార్యదర్శి మిసక రామరాజు, ఉపాధ్యక్షులు యలమంచిలి అప్పారావు, బొట్ట వరహాలు, పల్లా సత్యారావు, పట్నాల అప్పలరాజు, ముచ్చా రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొర్రెలు, మేకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్

## ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసిపి ప్రభుత్వం

**ప్రజాశక్తి-మునగపాక రూరల్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసిలి నాయుడు విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెబుతున్న జగన్ మోహన్ రెడ్డి మరో పక్క నిత్యావసర వస్తువుల ధరలతో పాటుగా విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి ప్రజల నెత్తిన శఠగోపం పెడుతున్నారని ఆరోపించారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పెంటకోట విజయ్, దాడి శివ, మళ్ల వరహా నర్సింగరావు, ఏపీఎం సత్యనారాయణ, ఆడారి జనార్ధన్, వెలగా మురళి, దొడ్డి రమేష్, ఆడారి లక్ష్మణరావు, బొడ్డేడ ప్రసాద్, ఆడారి గోవిందు, మళ్ల శేషు బాబు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్స్ రైతులకు బకాయిలు చెల్లించాలి

**ప్రజాశక్తి -వడ్డాది :** చోడవరం మండలం గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి 2022-23 సీజన్‌లో చెరకు సరఫరా చేసిన రైతులకు బకాయిలను వెంటనే చెల్లించాలని సుగర్స్ పరిరక్షణ సమితి అధ్యక్షులు, ఉత్తరాంధ్ర చర్చ వేదిక చోడవరం కన్వీనర్ అడపా నర్సింహమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వడ్డాదిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత క్రషింగ్ సీజన్లో 2,21,246 టన్నుల చెరకు క్రషింగ్ చేయగా, టన్నుకి రూ.2800 చెల్లించాల్సి ఉందని తెలిపారు. రూ.2500 చొప్పున కొంతవరకు రూ.30 కోట్లు చెల్లించారని, ఇంకా రూ.26 కోట్లు బకాయిలు చెల్లించవలసి ఉందని పేర్కొన్నారు. మద్దతు ధర పెంచకపోగా పేమెంట్లు సకాలంలో ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు

ప్రజాశక్తి- సబ్బవరం

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు పి. రాధాకుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎంఇఒ ఎస్.అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కర్రి.జగ్గారావు, ఉపాధ్యాయులు పివి. భాస్కరరావు, ఆర్.ప్రసాద్, సిహెచ్.కుమార్ ప్రకాశ్ పాల్గొన్నారు.

**కె.కోటపాడు :** కె.కోటపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాలల ఆవరణల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన సమావేశాల్లో ఎంఇఒ డివిడి.ప్రసాద్ మాట్లాడారు. అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, జగనన్న ఆణిముత్యాలు తదితర పథకాలపై వివరంగా తెలియజేశారు. సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సీతయ్యపేట హైస్కూల్‌లో సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

**బుచ్చయ్యపేట :** మండలంలోని సీతయ్యపేట హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు జి.విష్ణు, చైర్మన్ వి బాబురావు ఆధ్వర్యంలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. రాగి జావ, జగనన్న గోరుముద్ద, జెవికె కిట్లు పంపిణీ చేసిన వివరాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండపల్లి సత్యారావు, లక్ష్మి, ఉపాధ్యాయులు బి అప్పలరాజు పాల్గొన్నారు.

**వడ్డాది :** బుచ్చయ్యపేట మండలం వడ్డాది కెజిబివిలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. ముందుగా జగనన్న సందేశం సిబ్బంది చదివి వినిపించారు. స్కూల్ యూనిఫామ్ కుట్టించమని తల్లి తండ్రులకు తెలిపారు. కమిటీ చైర్మన్ వెలుగుల వరహాలు, వైస్ ఎంపిపి దొండా లలిత నారాయణ మూర్తి, సీత వెంకట రమణ, ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

**అనకాపల్లి :** జీవీఎంసీ 83వ వార్డు పరిధిలోని పెద్ద హైస్కూల్‌లో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. పాఠశాల హెచ్ఎం రుదిరా రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జాజుల రమేష్, ఉపాధ్యాయులు సత్తిబాబు, ఉగ్గిన అప్పారావు, కారుకుండి కన్నబాబు, బొండా శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వరలక్ష్మి

## అమ్మఒడిపై సమావేశం

**ప్రజాశక్తి-గొలుగొండ:** మండలంలోని ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.వరలక్ష్మి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మఒడి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పాఠశాల ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు జి.వరలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు లోచల రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 4న పిడిఎస్ బియ్యం వేలం

**ప్రజాశక్తి-నక్కపల్లి:** మండలంలోని పలు ప్రాంతాల్లో 6ఏ కేసుల్లో పట్టుబడ్డ పిడిఎస్ బియ్యంను వచ్చేనెల 4న వేలం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ ప్రాంతాల్లో పట్టుబడ్డ 665.90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద నిర్వహించనున్న వేలం పాటలో ఆసక్తి కలవారు పాల్గొనవలసిందిగా కోరారు. ఏ మండలంలో వారైనా పాల్గొన వచ్చునని తెలిపారు.

## కంటి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:** మండలంలోని చెట్టుపల్లి గ్రామంలోని సచివాలయం వద్ద సర్పంచ్ గజాల సూరిబాబు నాగరత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 75 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 30 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ వరహాలు, క్యాంపు కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి : బూడి

**ప్రజాశక్తి-మాడుగుల:** రైతుల సంక్షేమం వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మంగళవారం ఎం.కోడూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపిలు రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాస్, కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, ఇతర నేతలు ముమ్మిన రమణబాబు, గొల్లవిల్లి రాజేష్, పడాల అప్పలనాయుడు, పడాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న బూడి

# త్వరలో నూతన సభ్యత్వాల నమోదు

### జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు సురేష్ శాంతో

**ప్రజాశక్తి-మాడుగుల:** జన విజ్ఞాన వేదిక ప్రారంభించి నేటికీ 35 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మాడుగుల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులలో సైన్స్ ప్రతిభ తీసే లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తుందని, ఇందులో భాగంగా ప్రతి ఏడాది చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించి విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు సురేష్ శాంతో తెలిపారు. నూతన సభ్యత్వాలు నమోదు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాలపురెడ్డి నాగ చంద్ర, కార్యదర్శి గొరిపల్లపు మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు జాగాని ఈశ్వరరావు కోశాధికారి గొట్టాపు చిన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రిక ఆవిష్కరిస్తున్న శాంతో, తదితరులు

## అంగన్‌వాడీ భవనం ప్రారంభం

**ప్రజాశక్తి-కోటవురట్ల:** సంక్షేమ పథకాలు అర్హులందరికీ అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సూచించారు. వెంకటాపురం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలపై గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. గ్రామంలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. బోయిన కొత్తూరులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, తహసిల్దార్ జానకమ్మ, బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, స్థానిక సర్పంచ్ ఎస్ఎం ఇందిరా భవాని, స్థానిక ఎంపీటీసీ రత్నం పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

## త్వరలో 'పెద్దేరు' అభివృద్ధి పనులు

**ప్రజాశక్తి-రావికమతం:** ఆయకట్టు దారులకు సాగునీరు అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ తెలిపారు. మండలంలో గుమ్మాలపాడు గ్రామంలో పెద్దేరు రిజర్వాయర్ అభివృద్ధిపై అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దేరు రిజర్వాయర్ కాలువ సిమ్మెంటు లైనింగు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపాదనలు అందించడం జరిగిందన్నారు. ఇందుకు నిమిత్తం 84 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరలోనే టెండర్స్ పిలిచి పనులను ప్రారంభించడం జరుగు తుందన్నారు. ప్రాజెక్టు పరిధిలో 15 వేల 105 ఎకరాలు ఆయకట్టుదారులు ఉండగా ఒక చోడవరం నియోజకవర్గంలో 6,101 ఎకరాల ఆయకట్టు దారులకు సాగునీరు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రూ.10 కోట్లతో పెద్దేరు రిజర్వాయర్ కాలువ పనులను ప్రారంభించగా తాను మాడుగుల శాసనసభ్యునిగా 30 కోట్ల 50 లక్షల నిధులు తీసుకువచ్చి పెద్దేరు రిజర్వాయర్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ ముక్క మహలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, గ్రామ సర్పంచ్ బంటు సన్యాసినాయుడు, ఎంపీటీసీ శ్రీను, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు, ఎంపీడీవో వెంకన్నబాబు, తహశీల్దార్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో అభివృద్ధి ఏదీ?

**ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:** వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దౌర్జన్యాలు, దోపిడీలు అధికమయ్యాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, గ్రామంలో ఎస్సీ కాలనీ ఎటువంటి అభివృద్ధికి నోచు కోలేదన్నారు. ఇంటింటికి కుళాయిల పేరుతో 'రోడ్లను తవ్వేసి వదిలేశారని విమ ర్శించారు. శ్మశానాలు అడవులను తలపించే విధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ కాలనీలో దశాబ్దాల క్రితం నుంచి నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బంగారు నాయుడు, గుడివాడ సత్తిబాబు, నెల్లి మణికంఠ, చిటికెల హరినాద్, చిటికెల రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు

**ప్రజాశక్తి-నక్కపల్లి:** మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో తల్లి దండ్రులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అమ్మ ఒడి, మధ్యాహ్న భోజన పథకం, రాగిజావ పంపిణీ, జగనన్న విద్యాకానుక కిట్లను ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడం తో పాటు, విద్యార్థుల సంఖ్యను పెంపొందించి పాఠశాల అభివృద్ధి కి సహకరించేలా ప్రణాళికలను రూపొందించారు. అమ్మ ఒడి అర్హుల జాబితారె సచివాలయంలో తనిఖీ చేసుకోవాలని, ఈనెల 28న అమ్మ ఒడి నగదు తల్లుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహబూబున్నీ షా, గ్రామ పెద్దలు మదీనావలీ ,ఉపాధ్యాయులు ఎస్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్. ఫల్గుణరావు, ఎవి.ఎల్.ఎస్.కుమారి ,చిన్నారావు, కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్ఎం

# జగనన్న సురక్ష సర్వేను చేపట్టాలి



మాట్లాడుతున్న అధికారులు

**ప్రజాశక్తి -కోటవురట్ల:** జగనన్న సురక్ష అమల్లో డేటా ఆపరేటర్లు కీలక భూమిక పోషించాలని ఎంపీడీవో కాశీ విశ్వనాథ్ సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో డేటా ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల ఒకటి నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్షలో భాగంగా దరఖాస్తుదారులందరికీ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని కోరారు. సిబ్బంది సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రశేఖర్, ఈ ఓపిఆర్‌డి సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి పాల్గొన్నారు.

**కొత్తకోట:** అర్హులకు సంక్షేమ పథకాలు అందేందుకు కావలసిన ధ్రువపత్రాలను అందించే బాధ్యత గ్రామ వార్డు వాలంటీర్లతో పాటు గృహ సారధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రావికమతం తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు. రావికమతం మండలం కొత్తకోట పంచాయితీ కార్యాలయం ఆవరణలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గృహ సారధులతో పాటు వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాల న్నారు. సుమారు 12 రకాల సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్, ఉప సర్పంచ్ పందల దేవా, ఎంపీటీసీ సభ్యులు పూడి దేవా, కుంచా లక్ష్మీ శంకర్, కార్యదర్శి కష్ట మోహన్, వీఆర్ఓ లక్ష్మి, గృహసారథులు బి. వెంకట్, కె.మహేష్ పాల్గొన్నారు.

**నక్కపల్లి:** జగనన్న సురక్ష సర్వేను ప్రతి గడపకు వెళ్లి పక్కగా నిర్వహించాలని తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు కోరారు. మండలంలోని మంగళవారం డిఎల్ పురంలో జగనన్న సురక్షపై సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష విధి విధానాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ఏదైనా సర్టిఫికెట్లు అవసరమా ,ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులై ఉండి తప్పిపోయిన వారిని గుర్తించాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరసింగరావు పాల్గొన్నారు.

**జగనన్న సురక్ష పథకం పై హర్షం**

**నర్సీపట్నంటౌన్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం పై తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు ఏవి రమణయ్య హర్షం ప్రకటించారు. నెల రోజులు పాటు ప్రజా సమస్యలపై ఇళ్లకు వెళ్లి సేవలు అందించాలని వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, దవీకరణ పత్రములు జగనన్న సురక్షా పథకము ద్వారా పొందాలన్నారు. తూర్పు కాపులు ఈ అవకాశమును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. తూర్పు కాపు కులధ్రువీకరణ పత్రాలు పొందవలసిందిగా కోరారు. అనకాపల్లి జిల్లాలో నాతవరం నక్కపల్లి పాయకరావుపేట మండలాల్లో తూర్పు కాపులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని కోరడం జరిగిందన్నారు.

**జగనన్న సురక్షపై అవగాహన సదస్సు**

**పరవాడ :** మండలంలోని గొర్లివానిపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులతో మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పరవాడ, సబ్బవరం మండలాలు జగనన్న సురక్ష ఇన్‌ఛార్జి కోటాన రాము పాల్గొని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వైసిపి మండల అధ్యక్షులు కోన రామారావు, గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్ములు గోపి, ఎంపిటిసి గొర్లి వరలక్ష్మి ఏరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న శిరీషా రాణి

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి

**ప్రజాశక్తి -నక్కపల్లి :**మండలంలోని ఉద్దండపురం సిహెచ్‌బి అగ్రహారంలో జరుగుతున్న గ్రామ కంఠం సర్వేను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి పరిశీలించారు. గ్రామ కంఠంలో ఉన్న ఇల్లు, ఖాళీ నివేసిన స్థలాలు, ఇతర నిర్మాణ వివరాలను పక్కగా నమోదు చేయాలని సూచించారు. మ్యాప్‌ను పరిశీలించారు. సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఉద్దండపురంలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించి, చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి వెంకట నారాయణ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున విద్యార్థులు, పోలీసులు

## మాదకద్రవ్యాలతో అనర్థాలు

**ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:**మాదకద్రవ్యాల వినియోగం, రవాణాకు ప్రజలు దూరంగా ఉండాలని నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. ప్రపంచ మాదకద్రవ్య నివారణ వినియోగ నివారణ దినం సందర్భంగా అధీరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్, కాలేజీల విద్యార్థులతో స్థానిక శ్రీ కన్య కూడలి నుండి అబీద్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అభిద్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాతో వచ్చే నష్టాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నమ్మి గణేష్, పట్టణ ఎస్ఐ లు గోవిందరావు, ఎస్ఈబి ఎస్సై చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు..

## సర్పంచ్‌పై ఫిర్యాదు

**ప్రజాశక్తి-గొలుగొండ:**పింఛన్ ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకొని మోసం చేసిన సర్పంచ్‌పై బాధితుడు ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం మేరకు... గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీకి చెందిన శ్రీరంరెడ్డి సత్యనారాయణ దీర్ఘకాలికమైన చర్మ వ్యాధులతో బాధపడుతున్నాడు. ఈ దీర్ఘకాలిక వ్యాధికి పింఛన్ వస్తుందని, ఇందుకు గాను సదరన్ సర్టిఫికేట్ చేయించి పింఛన్‌కు అప్లై చేయడానికి రూ.20వేలు అవుతుందని లింగంపేట సర్పంచ్ తోకల సంతోష్‌కుమార్ తనకు చెప్పి అడ్వాన్సుగా ఐదువేల రూపాయలు తీసుకున్నాడని బాధితుడు సత్యనారాయణ వాపోయాడు. డబ్బులు తీసుకుని నేటికీ సుమారు సంవత్సర కాలంపైనే అయినప్పటికీ కాలయాపన చేస్తున్నాడన్నారు. సదరన్ సర్టిఫికేట్‌కు మెడికల్ టెస్ట్ చేయించమంటే ఏవో కారణాలు చెబుతూ సంవత్సరకాలంగా తిప్పు తున్నాడంటూ వాపోయాడు. తగు న్యాయం చేసి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలంటూ బాధితుడు మంగళవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు.

### రియల్ వ్యాపారస్తుల పట్టాల రద్దుకు..

# దళితుల ఆందోళన



నినాదాలు చేస్తున్న దళితులు

**ప్రజాశక్తి-రోలుగుంట:**జగనన్న భూ రీసర్వేలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని రోలుగుంట మండలం రత్నంపేటకు చెందిన దళితులు మంగళవారం సచివాలయం కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ, రోలుగుంట మండలం పనసలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 2, 3, 4, 6, 11లో 28 ఎకరాల భూములు 30 కుటుంబాలు, రత్నంపేట దళితులు, ఇతర పేదలు పూర్వం నుండి జీడిమామిడి వంటి పంటలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. 2022 సెప్టెంబర్‌లో వైయస్సార్ జగనన్న భూ రీసర్వే పనసలపాడు రెవెన్యూ గ్రామాన్ని పైలట్ గ్రామంగా గుర్తించి భూ సర్వే నిర్వహించారని తెలిపారు. సర్వే చేసేటప్పుడు సాగులో ఉన్న వారి పేర్లు, రికార్డులో నమోదు చేశారని, అనంతరం సాగులో లేని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.సాగులో ఉన్న వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామ సభ పెట్టకుండా, 9(2) నోటీసు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా రోలుగుంట తహశీల్దార్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై సాగులో లేని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారని విమర్శించారు. ఈ విషయమై 2022 డిసెంబర్ 9న, 2023 జనవరి 22న నర్సీపట్నం స్పందన సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. తాము సాగులో ఉన్న భూములకి సాగులో లేనట్టుగా రికార్డు తయారు చేశారని, వీటిపై దర్యాప్తు చేయాలని ఫిర్యాదు చేశామన్నారు. ఈ ఫిర్యాదు పై రెవిన్యూ కార్యదర్శి గ్రామాన్ని సందర్శించి తాము సాగులో ఉన్నట్టుగా రిపోర్టు ఇచ్చారని, అధికారుల్ని వీటిని పట్టించుకోకుండా గిరినేతరులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దళిత సంఘం నాయకులు ఆర్లి అప్పారావు పాల్గొన్నారు.

## నూకాలమ్మ భూముల వేలం

**ప్రజాశక్తి-ఎస్.రాయవరం:**మండలంలోని కొరుప్రోలు గ్రామదేవత నూకాలమ్మతల్లి ఆలయ భూముల కౌలు వేలం పూర్తయినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం అమ్మవారి ఆలయ ఆవరణలో జరిగిన వేలంపాటలో గ్రామస్థులు పాల్గొన్నారు. సర్వే నెంబరు 39/4లో ఉన్న ఎకరా ఇరవై ఏడు సెంట్ల భూమిలో జీడితోట ఫలసాయం తీసుకునేందుకు సంవత్సరానికి ఇరవై వేల ఐదు వందలకు గ్రామస్థుడు పోలవరపు శ్రీరాములు వేలం పాట పాడుకున్నారు. సర్వే నెంబరు 304/2 లో నున్న రెండు ఎకరాల పద్నాలుగు సెంట్ల పల్లం భూమి ఫలసాయం పొందుటకు సంవత్సరానికి పదహారు వేల ఒక వంద చెల్లించుటకు పాడుకున్నారని ఆయన తెలిపారు. కౌలుదారుల కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందన్నారు.ప్రతి ఏటా కౌలుదారులు ఆ సంవత్సరానికి సంబంధించిన కౌలు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి వి శ్రీనివాసరాజు, గ్రామ ఇంఛార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం, శ్రీసీతారామస్వామి ఆలయ చైర్మన్ యరమాటి సూరిబాబు, నూకాలమ్మ ఆలయ ట్రస్టీ కొంగర రాజు, గ్రామ నాయకులు కోరా రామారావు తదితరులు పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న మురళీకృష్ణ, తదితరులు

## కవగుంటలో వైద్యశిబిరం

**ప్రజాశక్తి- రావికమతం:** ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంతో ఎంతోమంది ప్రాణాలకు రక్షణ ఏర్పడుతుందని కవగుంట గ్రామ సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు అన్నారు. మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 60 మంది రోగులకు డాక్టర్ దుర్గాప్రసాద్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి నెల కవగుంట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో అనేకమందికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుమారి, ఏఎన్ఎం వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.



విత్తనాలు అందజేస్తున్న ఎంపిపి

## రాయితీపై విత్తనాల పంపిణీ

**ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:**మండలంలోని అమలాపురం గ్రామంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి మంగళవారం ప్రారంభించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ, గతంలో రైతులు విత్తనాలను మండల కేంద్రానికి, లేదా దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సర్పంచ్ శెట్టి శ్రీను, చెట్టుపల్లి వైసీపీ నాయకుడు, సచివాలయం కన్వీనర్ ఇన్నం రమణ, మండల వ్యవసాయాధికారి డి అప్పారావు, కార్యదర్శి రమణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌లో పిచికారి

**ప్రజాశక్తి -ఎస్.రాయవరం:**మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి యస్.రాయవరం బిసి బోయ్స్ వెల్ఫేర్ హాస్టల్‌లో కీటక నాశిని ద్రావణాన్ని పిచికారి చేశారు.కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇంఛార్జి పిఎన్‌విఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, దోమలను అంతం చేస్తే పలు వ్యాధులు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.అనూష, హెల్త్ సెక్రటరీ శ్రీరాములు పాల్గొన్నారు.



పిచికారి చేస్తున్న సిబ్బంది

## నేడు అంబులెన్స్‌లు ప్రారంభం

**ప్రజాశక్తి-మాడుగుల:**జన సేన నేత రాయపురెడ్డి ఆర్థిక సహాయంతో మండల కేంద్రంలోని రెండు అంబులెన్స్‌లు ఈనెల 28న ప్రారంభి స్తున్నట్లు ఆ పార్టీ నేత రొబ్బ మహేష్ తెలిపారు. పేద ప్రజల అవసరాల మాడుగుల, చీడికాడ మండల ప్రజల అవసరార్థం వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటలకు బస్ స్టాండ్ ఆవరణలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

## బంగారం అపహరణ

**ప్రజాశక్తి-రోలుగుంట:**రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామ శివారులో పాతూరు పార్వతి మహిళను బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు వెంబడించి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అపహరించారు. సుమారు లక్షా 50 వేల రూపాయలు విలువ చేసే రెండున్నర తులాల బంగారాన్ని అపహరించినట్లు పార్వతి తెలిపింది.

# జివిఎంసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మితో వెంకటరెడ్డి

**ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ :** జివిఎంసిలో కాంట్రాక్ట్ కార్మికులు, క్లాప్ డ్రైవర్లు, యుజిడి, వాటర్ వర్క్స్, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో శ్రీలక్ష్మిని రాష్ట్ర ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావుతో పాటు, పలువురు యూనియన్ నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా ఆయన జివిఎంసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులు అందరికీ మినిమం టైం స్కేల్ జీతం చెల్లింపులకు జిఒ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక్క రూపాయి కూడా భారం పడదని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తే కేవలం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.1143 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వెంకటరెడ్డి తెలిపారు. క్లాప్ కాంట్రాక్ట్ కార్మికులు సంబంధించి 2021లో స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్‌కు వాహనాలను సప్లై చేసిన కాంట్రాక్టర్‌కు ఇఎంఐ కింద నెలకు రూ.23,500 చెల్లించడం ద్వారా రెండేళ్లలో మొత్తం వాహనం సొమ్ము వచ్చేసిందని, ఆ వాహనాలను మున్సిపాలిటీలకి, కార్పొరేషన్‌లకు అప్పగిస్తే పెట్రోల్, మెయింటెనెన్స్, డ్రైవర్ రూ.18,500 చెల్లించడం పెద్ద భారం కాదని తెలిపారు. పర్మినెంటు ఉద్యోగల సమస్యలు కూడా ప్రస్తావించినట్లు వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముత్యాలరావు, గొలగాని అప్పారావు, మున్సిపల్ డిఎంఎ పి.కోటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్లు శివపార్వతులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఖరగ్‌పూర్ డివిజన్‌లో రైళ్ల రద్దు

**ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ :** ఖరగ్‌పూర్ డివిజన్‌లోని ఖరగ్‌పూర్-భద్రక్ సెక్షన్‌లోని బహనాగ బజార్ స్టేషన్‌లో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా 12 రైళ్ళు రద్దు చేస్తున్నట్టు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. జూన్ 28న 22831 హౌరా-శ్రీ సత్య సాయి ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22849 షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 12773 షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, 22854 విశాఖపట్నం- షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 22842 తాంబరం-సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్, 12868 పుదుచ్చేరి-హౌరా ఎక్స్‌ప్రెస్, 22826 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లు, జూన్ 29న 22888 ఎస్ఎంవి బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్, 22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 30న 22832 శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం- హౌరా ఎక్స్‌ప్రెస్, 22850 సికింద్రాబాద్ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్టు ప్రకటించారు. ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని కోరారు.